వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 31 ఆగస్టు 2022

ఉద్యోగులకు బాధ్యతతో పాటు హక్కులుంటాయి

- టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి

కడప వైద్య విభాగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

ఉద్యోగులకు బాధ్యతతో పాటు హక్కులు కూడా ఉంటాయని ఈ విషయాన్ని సీఎం జగన్ గుర్తించాలని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంకు ఇచ్చిన మాట తప్పడం అలవాటైందన్నారు. అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి మూడేళ్ల తరువాత అసాధ్యమని ఎలా చెబుతారని ప్రశ్నించారు. నిర్బంధాల ద్వారా ఉద్యమాన్ని అణచివేయలేరన్నారు. ఉద్యోగులను, ఉపాధ్యాయులను అక్రమంగా కేసులు, బైండోవర్ పెట్టడం బాధాకరమన్నారు. ఉద్యోగులపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు పీఆర్సీ ఎండమావిలా మారిందని బాధను వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాలను జగన్ బెదిరించడం సరికాదని హితవు పలికారు.

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

మదనపల్లెక్రైం, ఆగస్టు 30 ప్రభాతవార్త :

పట్టణంలోని ఓ లాడ్జిలో అప్పులబాధతో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు. ఈ విషాధకర సంఘటన సంబంధించి రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ కథన మేరకు. వాల్మీకిపురం మండలం మంచూరుగ్రామం సిద్దారెడ్డిగారిపల్లెకు చెందిన కంభం చంద్రశేఖర్‌రెడ్డి(26) బెంగుళూరులో ఓ కంపెనీలో పనిచేసేవాడు. చంద్రశేఖర్ స్థానికుల వద్దఅప్పులు అధికమై అప్పులు తీర్చలేక మనస్థాపంకు గురయ్యేవాడు. రుణదాతల ఒత్తిళ్ళు అధికం కావడంతో రెండు రోజుల క్రితం బెంగుళూరుకు వెలుతున్నానని చెప్పి వెళ్ళాడు. మదనపల్లెలోని ఆర్టీసి బస్టాండుకు సమీపాన ఓ లాడ్జిలో రూమును అద్దెకు తీసుకొన్నాడు. సోమవారం రాత్రి కుటుంబసభ్యులకు ఫోన్‌చేసి పలువురితో మాట్లాడినాడు. మంగళవారం ఉదయం లాడ్జి రూమ్‌బాయ్ తలుపులు తట్టిలేపాడు. ఎంతసేపు తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చి కిటికీలోనుంచి తొంగిచూశాడు. అప్పటికే ఆత్మహత్యకు పాల్పడి ఉండగా పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతిని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

వేల్పుల సచివాలయ ప్రాంగణం, ఇడుపుల పాయ ఎస్టేట్‌లలో ఏర్పాట్ల పరిశీలన

కలెక్టర్ విజయ్ రామరాజు

పులివెందుల, ఆగస్టు 30, ప్రభాతవార్త :

సెప్టెంబర్ 1, 2, 3వ తేదీల్లో జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం కడప ఎయిర్ పోర్ట్, వేల్పులలో హెలిప్యాడ్, సచివాలయ భవన సముదాయంతో పాటు.. ఇడుపులపాయ ఎస్టేట్ లో హెలిప్యాడ్, వైఎస్ఆర్ ఘాట్, నెమళ్ల పార్కు లో ఓపెన్ చర్చి ప్రాంగాణాలను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జిల్లా ఎస్పీ అన్బు రాజన్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ తో కలిసి పరిశీలించారు. అందులో భాగంగా.. ముందుగా కడప ఎయిర్ పోర్ట్ నుండి ప్రారంభం అయిన ఏ.ఎన్.ఎల్. కాన్వాయ్ కడప-పులివెందుల రోడ్డు మార్గం ద్వారా.. వేముల మండలంలోని వేల్పుల సచివాలయ ప్రాంగణం చేరుకుంది. ఎంపీ అవినాష్ రెడ్డితో కలిసి.. జిల్లా కలెక్టర్, ఎస్పీలు.. అక్కడ ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ తోపాటు.. సువిశాలమైన ప్రాంగణంలో రూపుదిద్దుకున్న గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం, వేల్పుల ప్రాథమిక సహకార పరపతి సంఘం, వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీ, పోస్టాఫీసు, మంచినీటి పథకం ట్యాంకు, క్యాంటీన్ భవనాలను జిల్లా

కలెక్టర్ పరిశీలించి.. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అనంతరం.. ఇడుపులపాయ ఎస్టేట్ లో.. హెలిప్యాడ్, వైఎస్ఆర్ ఘాట్, ముఖ్యమంత్రి బసచేసే గెస్టు హౌస్, ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించే నెమళ్ల పార్కులోని ఓపెన్ చర్చి ప్రాంగాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలలో ప్రోటోకాల్ ఏర్పాట్లు, బందోబస్తు, హెలిప్యాడ్ల నిర్మాణం, పలు నిర్మాణాల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ప్రణాళిక ప్రకారం పూర్తి చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పులివెందుల, జమ్మలమడుగు ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, డ్వామా పీడి యదుభూషన్ రెడ్డి, సీఎంవో భద్రతా సిబ్బంది, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిరాశ మిగిల్చిన డీఎస్సీ నోటిఫికేషన్

టీచర్ పోస్టులకు 50వేల మంది ఎదురు చూపులు

రాయచోటి, ఆగస్టు 30 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన టీచర్స్ రిక్రూట్ మెంట్ అర్హత కలిగిన ఉపాధ్యాయ అభ్యర్థులకు షాక్‌కు గురి చేసింది. మెగా డీఎస్సీ వస్తుందనుకుంటే డీఎస్సీ లిమిటెడ్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ రావడంతో ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ అధ్యాపక వర్గాలు తీవ్ర నిరాశకు లోనయ్యారు ఉమ్మడి జిల్లా నుంచి జెడ్పి ఎంపీపీ పాఠశాలలకు సంబంధించి 11 టీచర్ పోస్టులు మున్సిపల్ పాఠశాలకు 4 స్పెషల్ టీచర్స్7 టీచర్ పోస్టులకు మాత్రమే భర్తీ చేస్తున్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు ఉమ్మడి జిల్లాలో జెడ్పి ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో దాదాపు సెకండ్ గ్రేడ్ టీచర్స్ స్కూల్ అసిస్టెంట్స్ తెలుగు హిందీ పండిట్స్ ఉర్దూ పి ఈ టి ఇలా వివిధ కేడర్స్ లో దాదాపు 500 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని సంఘాల నాయకులు చెబుతున్నారు వీటిని భర్తీ చేయకుండా గత మూడు ఏళ్లుగా ఆలస్యం చేస్తూ వచ్చిన ప్రభుత్వం ఇటీవల పాఠశాలల విలీనం పేరుతో ఉపాధ్యాయుల సర్దుబాటు చేసింది ఈ ప్రక్రియ కూడా ఇంకా ఒక కొలిక్కి రాలేదు అనేక

పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉంది ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వం డీఎస్సీ విడుదల లో తీవ్ర జాప్యం చేస్తూ వస్తుంది ప్రత్యేక డిఎస్సి 2022 పేరుతో ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది ఇందులో జిల్లాలోని అన్ని విభాగాలు కలిపి 22 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్నట్లు ప్రకటించారు తాజా ప్రకటన చూసి నిరుద్యో ఉపాధ్యాయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మూడేళ్లుగా డీఎస్సీ కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన నిరుద్యోగులు (మిగతా IIవ పేజీలో)

విలువిద్య (అర్చరీ)లో కడప యువకుల ప్రతిభ

యూరోప్‌లో జరిగిన వరల్డ్ ఫీల్డ్ అర్చరీలో రెండు బంగారు పతకాలు అభినందించిన ముఖ్యమంత్రి అంజాద్ బాషా

కడప, ఆగస్టు 30 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు తో అంతర్జాతీయ క్రీడల్లో మన జిల్లా వాసులు సత్తా చాటుతున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో వరల్డ్ ఫీల్డ్ ఆర్చరీ ఛాంపియన్షిప్ లో విజయం సాధించిన వారిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ... యూరోప్ లోని ఎస్టోనియా లో జరిగిన వరల్డ్ ఫీల్డ్ ఆర్చరీ ఛాంపియన్షిప్ 2022లో భారతదేశం తరపున పాల్గొని కడప జిల్లాకు చెందిన వర్ది ఉదయ్ కుమార్, పివి సాయి శ్రీనివాసులు విలువిద్యలో అత్యుత్తమ ప్రతిభ కనపరచి రెండు బంగారు పతకాలు సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు.భారతీయ సంస్కృతితో ముడిపడిన విలువిద్య కళకు జీవం పోస్తూ దేశ విదేశాల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కీర్తిని చాటిచెప్పాడం నిజంగా గొప్ప విషయం అన్నారు. అనంతరం పతకాలు సాధించిన వీరిద్దరిని ఆయన సత్కరించారు.అలాగే క్రీడలపై ఆసక్తి కనబరిచేవారికి ప్రభుత్వం నుండి ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు.విలువిద్య అనేది ఏకాగ్రతను పెంచే ఒక గొప్ప కళ అని అన్నారు. భవిష్యత్తు లో మన జిల్లా వాసులు ఇలాంటి పథకాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.

అభివృద్ధి సంక్షేమమే జగన్ ప్రభుత్వం ధ్యేయం

ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష

కడప, కార్పొరేషన్, ఆగస్టు 30 ప్రభాతవార్త :

అభివృద్ధి..సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజలు మద్దతివ్వాలని ఉపముఖ్య మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కోరారు. మంగళవారం నగరంలోని 28 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ ఎస్. అరీఫుల్లాహ్ బాషా ఆధ్వర్యంలో మండి బజార్ కటిక వీధిపరిధిలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్ర మాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలు, సేవలు పట్ల లబ్దిదారుల మనోగతాన్ని తెలుసుకుంటూ ముందుకు సాగారు. పేద ప్రజలు ఏ మాత్రం ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందని ప్రశంసించారు. అమ్మఒడి, వైయస్సార్ పింఛన్ కానుక, వైయస్సార్ చేయూత వైయస్సార్ ఆసరా, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, వాహనమిత్ర వైయస్సార్ వసతి దీవెన, వైయస్సార్ విద్య దీవెన, పేదలందరికీ ఇల్లు వంటి సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తూ గడపగడపకు ఆయన పర్యటన సాగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కుల, మత, ప్రాంతాలకు, పార్టీల

కు అతీతంగా ప్రజ లకు సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. గడచిన 3 సంవత్సరాల కాలంలో అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి ఈనాడు గర్వాంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల ముందుకు వెళ్తున్నామని ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ 95 శాతం పూర్తిచేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 28 వ డివిజన్ కార్పొరేటర్ అరీఫుల్లాహ్, వివిధ డివిజన్ ల కార్పొరేటర్లు, మైనార్టీ నగరసెల్ అధ్యక్షుడు షఫీ,వైయస్సార్సీపీ నాయకులు, నగరపాలక సంస్థ అధికారి రమణా రెడ్డి,వివిధ కార్పొరేషన్ ఛైర్మన్‌లు, డైరెక్టర్స్, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మదనపల్లె అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

ప్రత్యేక నిధులు రూ.37.93కోట్లు మంజూరు

మున్సిపల్ కౌన్సిల్‌మీట్‌లో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, ఆగస్టు 30 ప్రభాతవార్త :

జిల్లాలోనే మదనపల్లెను ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూ జారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా రూ.37.93కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. మున్సిపల్ కార్యాలయ పక్కాభవన నిర్మాణానికి రూ.5కోట్లు, పట్టణంలోని 35వార్డుల్లో ప్రజా అవసరాల మేరకు మిగిలిన నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా రోడ్లు, నీటిఎద్దడి నివారణకు బోర్లు, మోటర్లను అమర్చుట, కల్వర్టులు, సిసిరోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కౌన్సిలర్లు అభివృద్ధి పనులకు సహకరించాలన్నారు. అవినీతి రహితంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటి ఏర్పాటు అయినప్పటి నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా మదనపల్లె మున్సిపాలిటికి రాజంపేట ఎంపి, లోకసభ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల సహకారంతో

గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారన్నారు. మరోవైపు సచివాలయాల ద్వారా వేల్ఫేర్ స్కీమ్‌లు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులు, గ్రామీణ ప్రాంత రోడ్లు చేపట్టడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనుల నిర్మాణానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కౌన్సిలర్లు కౌన్సిల్‌హాలులో నిధులు మంజూరుపై ఎమ్మెల్యే నవాజ్‌బాషాను అభినందించారు. అభివృద్ధి విషయంలో అందరూ ఎమ్మెల్యేను ఆదర్శంగా తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రమీళ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

రాయచోటి, ఆగస్టు 30 ప్రభాతవార్త :

విఘ్నాలను తొలగించి.. సర్వఫ శుభాలను ప్రసాదించే ఆ మహా గణపతి జిల్లా ప్రజలకు పరిపూర్ణమైన ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆకాంక్షించారు. ఈ నెల 31న బుధవారం "వినాయక చవితి" పర్వదినం సందర్భంగా.. జిల్లా కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు, వేడుకలు.. మన సంస్కృతీ, సంప్రదాయాలకువ ప్రతిబింబాలు. ఈ వినాయక చవితి పర్వదినం.. ప్రతి ఒక్కరికీ విఘ్నాలను తొలగించి సంతోషాన్ని, ఆనందాన్ని అందించాలని.. రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తస్థాయిలో అందాలని ఆయన ఆకాంక్షించారు.

అన్నమయ్య జిల్లా సుభిక్షంగా ఉండాలి

వినాయక చవితి సంధర్భంగా.. ఆ మహాగణపతి ఆశీస్సులతో ప్రతీ ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలన్నారు. పల్లెసీమలు పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కళకళలాడాలని ఆకాంక్షిస్తూ.. జిల్లా ఇంఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, శాసనమండలి ఉపాధ్యక్షురాలు జఖియా ఖానం, విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఎంపీ మిథున్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, జిల్లాలోని ఎం.ఎల్.సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జేసి తమీమ్ అన్సారీయా ఇతర ప్రజాప్రతినిధులు మంగళవారం జిల్లా ప్రజలందరికీ "వినాయక చవితి" శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేర్న కుమార్ బాధ్యతలు స్వీకరణ

IIIలో

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టరు, ఎస్పీలు

వేంపల్లె, ఆగస్టు 30, ప్రభాతవార్త :

సెప్టెంబరు 1, 2, 3 తేదీలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో పర్యటించనున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు సూచించారు. మంగళవారం ఇడుపులపాయ ఎస్టేట్‌లో హెలిప్యాడ్, వైఎస్ఆర్ ఘాట్, నెమళ్లపార్కులోని ఓపన్‌చర్చి ప్రాంగణాలను కడప ఎస్పీ అన్బురాజన్, కడప కమీషనరు ప్రవీణ్‌చంద్, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, తదితరులతో కలిసి కలెక్టరు పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించాలని తెలిపారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా పకడ్బంధీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల, జమ్మలమడుగు ఆర్డీవోలు వెంకటేష్, శ్రీనివాసులు, డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి, సీఎం కార్యాలయ భద్రతా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

వార్త IV వ పేజీలో

గంగిశెట్టి రమణయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ప్రొద్దుటూరు, ఆగస్టు 30

ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పట్టణము ఎంజీ ఆటో నగర్ పక్కన ఉన్న పెట్రోల్ బంక్ నందు మంగళవారం ఉదయం వినాయక చవితి సందర్భంగా గంగిశెట్టి రమణయ్య ఫౌండేషన్ అధినేత గంగిశెట్టి అభినయ్ ఆధ్వర్యంలో పండుగ రోజున ప్రజలకు ప్రముఖ బంగారు వ్యాపారవేత్త బుశెట్టి రామ మోహన్ రావు చేతుల మీదుగా ఎకో ఫ్రెండ్లీ గణేశ విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి విగ్రహాల ఉపయోగించడం వల్ల త్రాగునీరు, సాగుకు ప్రధాన వనరుగా ఉన్న సరస్సులు, నదులలో నీరు కలుషితం కాకుండా నిరోధించబడుతుందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైసిపి పార్టీ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ఆశీస్సులతో వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ కరీం బాషా ఆధ్వర్యంలో వైసిపి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. పార్టీ పెద్దలు నాకు ఇచ్చిన బాధ్యతలు నిష్పక్షపాతంగా నిర్వహిస్తానన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకొని నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ మాదిగ పోరాట సమితి దళిత నాయకులు వెంకటేష్, ఏపీ స్టేట్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ,ఏపీ దళిత నాయకులు యల్లయ్య, సుధాకర్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల చర్యల్లో అధికారుల నిర్లక్ష్యంపై కౌన్సిలర్ల ఆగ్రహం

ప్రొద్దుటూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని ఎన్నో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకునే అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారన్న దానిపై కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు మంగళవారం మున్సిపల్ కార్యాలయ సమావేశం భవనంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి అధ్యక్షతన మున్సిపల్ పాలకమండలి సాధారణ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా 22 అంశాలను సాధారణ అజెండాగా టేబుల్ అజెండాగా నాలుగు అంశాలను కౌన్సిల్ సభ్యుల ఆమోదం కొరకు అధికారులు ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఆమోదం తెలిపింది ముఖ్యంగా పట్టణంలోని అక్రమ కొళాయి కనెక్షన్లకు క్రమబద్ధీకరించుకొనేందుకు ఆగస్టు 31 వరకు ఉండగా ఆ సమయాన్ని సెప్టెంబర్ 9 వరకు పొడిగిస్తూ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. 13వ వార్డు పరిధిలోని శ్రీరాముల పేట టర్నింగ్‌లో వ్యాపార సముదాయం విషయంపై అధికారుల తీరును వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష తప్పు పట్టారు. శివాలయం వీధి నుంచి శ్రీరాముల పేటకు తిరిగే మలుపులోని ఓ వ్యాపార దుకాణం మున్సిపాల్టీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టడమే కాక, మున్సిపల్ స్థలంలోకి ఆక్రమణలకు జరిపి, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న విషయాన్ని ఆధారాలతో సహా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు, సంబంధిత సచివాలయ టౌన్ ప్లానింగ్ సెక్రటరీకి తెలియజేసినా ఎందుకు రెండు నెలలుగా చర్యలు తీసుకోవడంలేదో చెప్పాలని అధికారులను నిలదీశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు పాతకోట బంగారం రెడ్డి సి ఎస్ ఖాజా మొహిద్దిన్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం కడప

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఆగస్టు 30

ప్రభాతవార్త :

ఫ్యాక్షన్‌కు స్వస్తి చెప్పి ఫ్యాషన్ పై మొగ్గు చూపుతూ సంస్కృతి సాంప్రదాయాలు అభిమానం ప్రేమ ఆప్యాయతలతో నిండి ఉన్నదే కడప జిల్లా అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పునరుద్ఘాటించారు. పొద్దుటూరు లోని కొంతమంది యువకులు ఆర్ఆర్ గ్రూప్స్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రొద్దుటూరు సంస్కృతి సాంప్రదాయాలు ప్రజల ఆహారపు అలవాట్లు తీపి జ్ఞాపకాలతో కూడిన పాటను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప బాంబుల గడ్డగా రాక్షసులుగా ఫ్యాక్షలిస్టులుగా అనాగరికులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు కడప జిల్లాలో ఎంతోమంది మహానుభావులు జన్మించారని ఆయన గుర్తు చేశారు శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో అల్లసాని పెద్దన.మొల్ల అన్నమయ్య వేమన పుట్టపర్తి నారాయణాచార్యులు తదితర మహాకవులు జన్మించిన గడ్డగా ఆయన చెప్పుకొచ్చారు సాక్షాత్ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి కీర్తనలను అన్నమయ్య ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ ప్రముఖ కవి జింకా సుబ్రమణ్యం సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

నిరాశ మిగిల్చిన డీఎస్సీ నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

తమ ఆశల్ని ప్రభుత్వం వమ్ము చేసిందని మండిపడుతున్నారు.

నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థుల ఆగ్రహం :

ఉమ్మడి జిల్లాలో సంవత్సరము రెండు నుంచి ఐదు వేల మంది డి ఈ డి బీఈడీ స్పెషల్ కోర్సులు పూర్తి చేసి బయటకు వస్తున్నారు. మరోవైపు గతంలో డిఎస్సీ రాసి పోస్టుల పొందలేని వారి సంఖ్య అంతకు రెట్టింపు ఉంటుందని ఉపాధ్యాయ సంఘాలు చెప్తున్నారు. జిల్లాలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలయితే అర్హత సాధించి డీఎస్సీకి దరఖాస్తు చేసే నిరుద్యోగ ఉపాధ్యాయులు దాదాపు 50 వేల మంది పైనే ఉంటారని సమాచారం ప్రభుత్వం మాత్రం పోస్టుల భర్తీలో చొరవ చూపడం లేదని నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కంప్యూటర్ ఆధారంగా పరీక్షలు :

టీచర్ పోస్టుల భర్తీకి అక్టోబర్ 23 నుంచి పరీక్షలు నిర్వహించనున్నారు సబ్జెక్టుల వారిగా ఈ పరీక్షలు ఉదయం మధ్యాహ్నం కంప్యూటర్ ఆధారంగా జరుగుతాయి. ఇందులో మెరిట్ రిజర్వేషన్లు ఇతర నిబంధనలు ప్రకారం ఆయా పోస్టులు భర్తీ చేస్తారు టీచర్ పోస్టులు భర్తీకి సంబంధించి అభ్యర్థులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ వచ్చిన మార్కులకు 20 శాతం వెయిటేజ్ ఇవ్వనున్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్లు ఇతర నిబంధనలను అనుసరించి పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. జనరల్ మహిళ బీసీ ఎస్సీ ఎస్టీ దివ్యాంగులు ఈ పోస్టులకు దరఖాస్తు చేయడానికి అర్హులు ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ తీవ్ర నిరాశ గురిచేసిందని డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ టీచర్లు తెలిపారు. వందల సంఖ్యలో ఖాళీలు ఉంటే నా మాత్రం నోటిఫికేషన్ తో భర్తీ చేస్తున్నట్లు పేర్కొనడం మనోవేదనకు గురిచేస్తుందన్నారు. ప్రభుత్వం ఖాళీగా ఉన్న అన్ని టీచర్ పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగ ఉపాధ్యాయులు కోరుతున్నారు.

సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో సీఎం పర్యటన

కడప క్రైం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

వచ్చే నెల 1, 2, 3 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో కడప విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ వి.విజయ రామరాజుతో కలిసి మంగళవారం ముందస్తు భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ అన్బురాజన్ పలు సూచనలు చేశారు. భద్రతా చర్యలపై పోలీసు అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. భద్రతను కట్టుదిట్టం చేయాలని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ వెంట కడప డీఎస్పీ బి.వెంకట శివారెడ్డి, ఏఆర్ డీఎస్పీ రమణయ్య, పోలీసు, ఇతర శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

ఐస్‌క్రీం రవి ఆధ్వర్యంలో భక్తులకు మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన మేయర్

కడప కార్పొరేషన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

బుద్ధికి, సిద్ధికి నాథుడైన వినాయకుడు ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి విఘ్నాలన్నింటినీ తొలగించాలని కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, కార్పొరేటర్ తుంగా విజయలక్ష్మి, 23వ డివిజన్ వైకాపా ఇన్‌ఛార్జి తుంగా (రవీంద్రనాథ్‌రెడ్డి) ఐస్‌క్రీం రవిలు అన్నారు. మంగళవారం కడప నగరంలోని మురళీ థియేటర్ సర్కిల్‌లో ఉన్న ఎంజాయ్ ఐస్‌క్రీం ఎదుట ఉచిత మట్టి వినా యక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ సురేష్‌బాబు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా వైసీపీ నాయకులు ఐస్‌క్రీం రవి వినాయక చవితి పండగ సందర్భంగా ఉచిత మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. దేశంలోనే అత్యధిక సంక్షేమ పథకాలను జగన్ సర్కార్ అమలు చేస్తుందని ప్రజలు ప్రశంసిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం కార్పొ రేటర్ విజయలక్ష్మి, 23వ డివిజన్ వైకాపా ఇన్‌ఛార్జి ఐస్‌క్రీం రవిలు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఎలాంటి అవరోధాలు లేకుండా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మట్టి గణపతి విగ్రహాలనే వినియో గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళా నాయకురాళ్లు తెలుగు పులి వెంకట సుబ్బమ్మ, కృష్ణవేణి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాన్ని పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం..

కడప కార్పొరేషన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

వినాయక చవితి పండగ దినాన్ని పురస్కరించుకొని భక్తులకు మట్టి వినాయక విగ్రహాన్ని పంపిణీ చేసినట్లు బొమ్మన ఫౌండేషన్ డైరెక్టర్ బొమ్మన విజయ్ పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని వై.జంక్షన్ నందు బొమ్మనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొమ్మన విజయ్ మాట్లాడుతూ ఈ ఏడాది భక్తులు పెద్దఎత్తున వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో బొమ్మన ఫౌండేషన్ సభ్యులు మణికంట, ఓబుల్‌రెడ్డి, సురేంద్ర, శ్రీకాంత్, దినేష్ పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

కడప కార్పొరేషన్, ఆగస్టు 30, ప్రభాతవార్త

కడప నగరంలోని ఎన్జీవో కాలనీలో వినాయక చవితి సందర్భంగా అబ్దుల్ కలాం సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్యంగా అతిథులుగా స్టెప్ సీఈవో బ్రహ్మయ్య, అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షుడు ఆడిటర్ తౌహిద్ ఖాన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు స్టెప్ సీఈవో బ్రహ్మయ్య మాట్లాడుతూ మట్టి విగ్రహాలు పూజించడం మంచి పరిణామమన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. కరోనా వల్ల గతేడాది పండగ జరుపుకోలేదని, ఈ సంవత్సరం ప్రతి ఒక్కరూ సంతోషంగా పండగ జరుపుకోవాలని కోరారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం సేవా సమితి సభ్యులను అభినందించారు. అనంతరం సంస్థ అధ్యక్షుడు ఆడిటర్ తౌహిద్‌ఖాన్ మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా తమ సంస్థ తరపున మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పిలిచిన వెంటనే కార్యక్రమానికి విచ్చేసిన స్టెప్ సీఈవో బ్రహ్మయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టెప్ ఆఫీసర్ వెంకట సుబ్బరాయుడు, సేవా సంస్థ ఉపాధ్యక్షుడు శరన్‌కుమార్, సభ్యులు వినోద్, సూర్య, ప్రసాద్, సాయి, రాజేష్ పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో బీఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు

కడప వైద్య విభాగం, ఆగస్టు 30, ప్రభాతవార్త

బీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడప నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం సమీపంలోని ప్రేమాలయంలోని వసతి గృహం, ఆజాద్ నగర్‌లోని బృందా వృద్ధాశ్రమంలో మంగళవారం ఎం.లక్ష్మీ నరసింహులు, వెంకటలక్ష్మి మనుమడు ఎం.జష్విత్ 2వ పుట్టిన రోజు సందర్భంగా చిన్నారి తండ్రి ఎం.నరసింహ, తల్లి పద్మావతి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. సేవ చేయడంలో నిజమైన సంతృప్తి, నిరాశ్రయులకు వసతి గృహంలో పేదలకు అన్నదానం చేయడం అదృష్టమన్నారు. అన్ని దానాల కంటే అన్నదానం గొప్ప అన్నారు. బీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిత్యం జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వాలంటీర్లు హిమ శివశంకర్‌రెడ్డి, నారాయణరావు, శ్రీని వాసులురెడ్డి, సుబ్బరాయుడు, రాజశేఖర్, రాంకోటిరెడ్డి, హరిబాబు పాల్గొన్నారు.

విశ్వప్రగతి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు

కడప వైద్య విభాగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

విశ్వప్రగతి చిట్‌ఫండ్ అధినేత తుంగా రమణయ్య ఆధ్వర్యంలో మంగళ వారం స్థానిక ఎన్జీవో కాలనీలోని చిట్‌ఫండ్ ఆవరణలో 500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుంగా వెంకటేష్, మేనేజర్ పొట్టి శ్రీనివాసులు, డెవలప్‌మెంట్ ఆఫీసర్ వాసుదేవరెడ్డి, రాజ మోహన్, నరసింహులు, చెన్నయ్య, ప్రసాద్‌రెడ్డి, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొంగలవీడు ఆర్బీకే వద్ద పీఎం కిసాన్ కేవైసీ నమోదు

బద్వేలు రూరల్, ఆగష్టు 30 ప్రభాతవార్త

మండల వ్యవసాయాధికారి చంద్ర మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధి లోని కొంగలవీడు పంచాయతీ రైతు భరోసా కేంద్రం నందు పిఎం కిసాన్ ఇ-కేవైసీ వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల ఖాతాలలో నగదు జమ కావాలంటే తప్పనిసరిగా ఇ-కేవైసీ పిఎం కిసాన్ ద్వారా నమోదు చేయించుకోవాలని లేదా మీ-సేవ కేంద్రం నందు, సచివాలయం, రైతు భరోసా కేంద్రాలలో రైతులు నేరుగా పిఎం కిసాన్ వెబ్‌సైట్‌లో ఇ-కేవైసీ చేయించు కోవాలని, ఈ నెల 31వ తారీఖు వరకు గడువు ఉన్నందున ప్రతి రైతు తప్పనిసరిగా ఇ-కేవైసీ చేసుకోవాలని తెలిపారు. పంట వేసిన ప్రతి రైతు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు, ఏ పంట ఎన్ని ఎకరాలు సాగు చేశారని తెలిపిన వెంటనే అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంటనే ఇ-పంట నమోదు చేస్తారని తెలియజేశారు. ఇ-పంట నమోదుతో పంటలు ముందస్తు ధరకు కొనడానికి వీలు ఉంటుందని, సున్నా వడ్డీ పంట రుణాలకు అర్హులవుతారని, పంట నష్ట పరిహారం ప్రభుత్వం ఇ-కేవైసీ నమోదు చేసుకున్న వారికి అందిస్తుందని, పంట భీమా వర్తించడానికి కూడా ఇ-పంట తప్పనిసరిగా చేయించుకోవాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ రెడ్డి బాషా మరియు ఏఈఓ తెలియజేయడం జరిగిందన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

బ్రహ్మంగారి మఠం, ఆగష్టు 30 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని పోలేరమ్మ గుడి సమీపంలో నివాసం ఉంటున్న షేక్ మస్తాన్ బీ అనే వృద్ధ మహిళకు బద్వేలు సాయి దీవెన కుటుంబ ట్రస్ట్ ప్రతినిధి జమాల్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను మండల అధ్యక్షులు చిలేకాంపల్లె వీరనారాయణ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. దిక్కులేని స్థితిలో ఒంటరిగా ఉంటున్న వృద్ధ మహిళకు ప్రభుత్వం అందిస్తున్న పింఛన్‌తో పాటు పలువురు దాతలు ముందుకొచ్చి నిత్యావసర సరుకులు అందజేయడం విశేషం. ఎంపీపీ వీరనారాయణ రెడ్డి సహకారంతో దాతలు ముందుకొచ్చి సహాయం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాలరామిరెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

నేటి జగనన్న కాలనీల నిర్మాణం ఓ చరిత్ర

– పద్మశాలీ సంఘం డైరెక్టర్ సురేంద్రనాథ్

తంబళ్లపల్లె, ఆగస్టు 30, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల నిర్మాణం రాష్ట్రంలో ఓ చరిత్రగా మిగిలిపోతుందని రాష్ట్ర పద్మశాలి సంఘం డైరెక్టర్ సురేంద్రనాథ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో ఆనంద్‌కుమార్, ఎమ్మెల్యే పి.ఎ. మస్తాన్ ఆధ్వర్యంలో పరస తోపు సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు, పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాజకీయాలకతీతంగా నెరవేర్చే బాధ్యత మీదేనన్నారు. ముఖ్యంగా వాలంటీర్లు ప్రతి గడపలో ప్రభుత్వం ద్వారా వారికి సంక్రమించిన పథకాలను కూలంకషంగా వివరించి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం మోడల్ స్కూల్ వద్ద నిర్మాణం జరుగుతున్న జగనన్న కాలనీలను సందర్శించి లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు యుద్ధ ప్రాతిపదికన సంబంధిత శాఖల అధికారులు ముమ్మరం చేయాలన్నారు. వారి వెంట హౌసింగ్ ఏఈ సుజాత, సర్పంచి పార్వతమ్మ(శ్రీనివాసులు), ఎంపీటీసీ సరోజమ్మ, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి చదరంగ పోటీలకు ఎంపిక

కడప కార్పొరేషన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

వచ్చేనెల సెప్టెంబర్ 1వ తేదీన అన్నమయ్య, కడప ఉమ్మడి జిల్లాల అండర్ 13, 15 బాల బాలికలకు జిల్లా స్థాయి చదరంగం పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయికి ఎంపికచేయబడునని ఆల్ కడప చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. వి. గంగాధర్ రెడ్డి, జి. వెంకట సుబ్బయ్యలు తెలిపారు. ఈ పోటీలకు వేదికగా మైదుకూరు దగ్గర చిన్నగురువలూరు గ్రామంలోని శ్రీ స్వామి వివేకానంద విద్యానికేతన్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించబడునని కరెస్పాండంట్ నాగేశ్వర రెడ్డి టోర్నమెంట్ ఆర్గనైజర్ బి. సెబాస్టియన్, బి. రాజేష్ చక్రవర్తిలు తెలియజేసారు. పోటీలలో పాల్గొను క్రీడాకారులు చెస్ కిట్టు తమవెంట తీసుకుని రావలయునని మా మనవి. వివరములు 9010451585, 9985220205 సంప్రదించగలరు.

మట్టి వినాయక విగ్రహాల వైపే మొగ్గు

తంబళ్లపల్లె, ఆగస్టు 30, ప్రభాతవార్త

తంబళ్లపల్లె మండలంలో వినాయక చవితి పండగ సందర్భంగా ఎక్కువ మంది మట్టి వినాయక విగ్రహాల వైపే మొగ్గు చూపారు. వినాయక మట్టి విగ్ర హాల ఏర్పాటుపై ఓ వైపు పోలీసులు, ప్రజా సంఘాలు ఇచ్చిన సూచనలు సత్ఫలితాలనిచ్చాయి. తంబళ్లపల్లె మండల కేంద్రంలో వినాయక చిట్టి విగ్రహాలకు భలే గిరాకీ మహిళలు సైతం విగ్రహాలు కొనడానికి ఎగబడడం విశేషం. ఎస్సై శోభారాణి మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాలలో యువత తగు జాగ్రత్తలు పాటించి ప్రమాదాలకు లోను కాకుండా అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు.

ఉద్యోగుల విషయంలో మడమ తిప్పిన జగన్..

– వి.ఎస్.అమీర్‌బాబు

కడప వైద్య విభాగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు, ఉద్యోగల విషయంలో సీఎం జగన్ ఇచ్చిన మాట తప్పి మడమ తిప్పారని టీడీపీ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే పీఆర్‌సీ రద్దు చేస్తానని మాట ఇచ్చి నేడు మూడేళ్లపుతున్నా ఇప్పుడు పీఆర్‌సీ రద్దు విషయంలో మాట తప్పడం సిగ్గుచేటన్నారు. పీఆర్సీ ఉద్యోగులకు ఎండమావిలా మారిందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సానవరెడ్డి శివకొండారెడ్డి, నగర ప్రధాన కార్య దర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర మైనార్టీ నాయకుడు సి.ఎస్.నాసర్ అలీ, క్రిస్టియన్ సెల్‌నాయకుడు ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రారంభం కానున్న వినాయక ఉత్సవాలు

గోపవరం,ఆగస్టు 30 ప్రభాతవార్త;

మండల పరిదిలో నేడు వినాయక చవితి ఉత్సవాలు అంగరంగా వైభవంగా ప్రారంభం కానున్నాయి, కరోనా మహమ్మారి వల్ల వినాయక స్వామి కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడిన విషయం తెలిసిందే,ఈ ఏడాది ఎటువంటి అవాతరాలు లేకపోవడంతో ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆయా గ్రామ ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూన్నారు,తోలి పండుగగా వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో నిర్వహించి వినాయ స్వామి కృపకు ప్రజలు పాత్రులవుతారు. ప్రతి గ్రామంలలో సమైఖ్య భావాన్ని పెంపొందించుకొనే విదంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహీస్తారు. కాగా ఎటువంటి ఇబ్బందులూ జరగకుండా ఎస్ఐ చంద్రశేఖర్ కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేసారు,సుమారు 70 వినాయక స్వామి విగ్రహాలను ఆయా గ్రామాలతో కొలువు తీర్చనున్నారు,ప్రదమ పూజలందుకొనే ఈ స్వామి కార్యక్రమం ఎటువంటి అవరోదాలు లేకుండా ప్రశాంతంగా జరగాలని కోరుకుందాం,

బాలికల నిష్పత్తి పెంచేందుకు గ్రామ సభ

గోపవరం,ఆగస్టు 30 ప్రభాతవార్త;

మండలంలో బాలికల జననాల నిష్పత్తి పెంచేందుకై ప్రత్యేక అవగాహణా కార్యక్రమాన్ని మంగ్లవారం నిర్వహిం చారు. హెల్త్ సూపర్‌వైజర్ శివరామిరెడ్డి ఆధ్వర్యంలో కాలువపల్లె ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ భ్రూణహత్యల నివారణకోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తూన్నామన్నారు. ఈ విష యంలో ప్రజలు కూడా తమకు సహకరిం చాలన్నారు. బాల, బాలికల జననాల విషయంలో బారీగా తేడాలున్నాయన్నారు. ప్రస్తుతం నిర్వహించే కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ అవగాహణను పెంపొందించు కోవాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విదంగా 1000 మంది బాలురకు కేవలం 630 మంది బాలికలున్నా రన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, ఎఎన్ఎమ్, పద్మజ, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు వినాయక పర్వదిన శుభాకాంక్షలు

– జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

కడప క్రైం, ఆగస్టు 30, ప్రభాతవార్త

జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు, వినాయక చవితి పర్వదిన పండగ సందర్భంగా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు భక్తిభావం, సామరస్యంతో పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా లో వినాయక మండప నిర్వాహకులు పోలీ

అమూల్ డెయిరీలో లక్షలీటర్ల పాలసేకరణ లక్ష్యం

డెయిరీ వైస్‌ఛైర్మెన్, ఎమ్మెల్యే రాజేంద్రనాథ్‌సిన్హా

మదనపల్లె, ఆగస్టు 30 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం, అమూల్ సహకార డెయిరీ సంయుక్తంగా నిర్వహిస్తున్న అమూల్ డెయిరీలో రోజుకు లక్షలీటర్ల పాలసేకరణ లక్ష్యంగా తీసుకెలుతానని గుజరాత్ రాష్ట్రం అమూల్ సహకార డెయిరీ వైస్ ఛైర్మెన్, ఎమ్మెల్యే పర్మార్ రాజేంద్రనాథ్‌సిన్హా తెలిపారు. మంగళవారం అన్నమయ్యజిల్లా మదనపల్లెలో నిర్వహిస్తున్న అమూల్ డెయిరీని సందర్శించి డెయిరీలో ఆదునీకరించిన హెచ్‌ఓటి ప్లాంటును ఏపి డిడిసిఎఫ్ ఎండి అహమ్మద్‌బాబుతో కలసి ప్రారంభించారు. అనంతరం వైస్‌ఛైర్మెన్ మాట్లాడుతూ గుజరాత్‌లో అమూల్‌డెయిరీ రోజుకు 35లక్షలు పాలుసేకరిస్తూ రైతుల సహకార సంస్థగా నిలిచిందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వంతో సంయుక్తంగా నిర్వహిస్తున్న అమూల్ డెయిరీని కూడా ముందుకు తీసుకెలుతామన్నారు. ఎండి అహమ్మద్‌బాబు మాట్లాడుతూ దేశంలోనే పాడిపరిశ్రమకు నాణ్యమైన పాలకు రాష్ట్రం పేరు ఉందన్నారు. మహిళా సంఘాలతో అమూల్ డెయిరీ నిర్వహిస్తున్నామన్నారు. ఏపిలో అమూల్ అడుగుపెట్టాకా ఆవుపాలు రూ.5, బరెప్రాలు రూ.10వరకు అధికంగా రైతులకు అందిస్తున్నామన్నారు. ఇక్కడి హెచ్‌ఓటి ప్లాంటు నుంచి టెట్రాప్యాకెట్లును ఫిల్లింగ్ చేసి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తామన్నారు. రైతులకు తక్కువవడ్డీతో రుణాలు ఇప్పిస్తామన్నారు. 2వేల గ్రామాల్లో బిఎంసియులు ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు రూపొందించామన్నారు. అమూల్‌పాలు నాణ్యత మిగిలిన వాటితో ఉందందన్నారు. తొలుత డెయిరీలో వినాయక పూజలు చేసి అమూల్ డెయిరీ బోర్డుకు చెందిన ఎండి డైరెక్టర్ల చేత ప్లాంట్లును ప్రారంభించారు.

నాయిబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరిస్తా

రాష్ట్ర అధ్యక్షులు యనాదయ్య

కలికిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని నాయిబ్రాహ్మణుల సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర నాయి బ్రాహ్మణుల కార్పొరేషన్ ఛైర్మెన్ యానాదయ్య పేర్కొన్నారు. మంగళవారం నాయిబ్రాహ్మణుల కార్పొరేషన్ ఛైర్మెన్ కలికిరికి విచ్చేశారు. ఆయనకు రాష్ట్ర నాయి బ్రాహ్మణుల మహిళా కార్యదర్శి కాకర్ల పద్మజ, నాయిబ్రాహ్మణులు ఘన స్వాగతం పలికారు. కులంపేరుతో దూషించేవారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ప్రత్యేక జీఓను ప్రవేశపెట్టిందన్నారు. కలికిరిక్రాస్ నాలుగురోడ్లులో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అక్కడ నుంచి మదనపల్లె రోడ్డు మార్గంలో ఉన్న కళ్యాణమండపంలో జరిగే సమావేశానికి ర్యాలీగా వచ్చారు. సమావేశంలో రాష్ట్ర నాయిబ్రాహ్మణులు కార్పొరేషన్ ఛైర్మెన్ మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులను కులంపేరుతో దూషిస్తే చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం జిఓ 50ను ప్రవేశ పెట్టిందన్నారు. దేవాలయాల్లో పనిచేసే క్షరకులకు ఉద్యోగ భద్రత విషయంపై సిఎం జగన్ సానుకూలంగా స్పందించి నట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలో జగనన్న సంక్షేమయాత్రను కుప్పం నుంచి ఇచ్చాపురం వరకు నిర్వహించ బడుతుందన్నారు. నాయిబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర నాయి బ్రాహ్మణుల సంగం మహిళా కార్యదర్శి కాకార్ల పద్మజ ఛైర్మెన్ యనాదయ్య దృష్టికి తేవడం జరిగింది. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా నాయిబ్రాహ్మణుల సంఘం అధ్యక్షులు ఎ. సుబ్రమణ్యం, రాష్ట్ర నాయకులు బి.సుబ్రమణ్యం, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు ఆవుల విశ్వ నాథ్, తిరుపతి నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సురేంద్ర, కలికిరి మండల నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రకాష్‌లు పాల్గొన్నారు.

మర్రికుంటపల్లెలో ఉచిత వైద్యశిబిరం

కలికిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ నడింపల్లె, వీరవాండ్లపల్లె గ్రామాల్లో మంగళవారం వేడికుర్తి వైద్యాధికారి చిన్నరెడ్డప్ప ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు జ్వరాలతో బాధపడు తుండడంతో సర్పంచ్ రెడ్డిరామ్, కార్యదర్శి తిమ్మారెడ్డిలు పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ఉచిత వైద్యసేవలు నిర్వహించి రోగులకు వైద్యం అందించాలని డాక్టర్లదృష్టికి తీసుకెళ్లడంతో మంగళవారం వైద్యసిబ్బంది గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి జ్వరపీడితలకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఏఎన్ఎం నిర్మలమ్మ మాట్లాడుతూ ఇంటిపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిఎల్‌హెచ్‌పి ఆబీదా, సచివాలయ ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్త సుమలత, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు మృతి

పెద్దతిప్పసముద్రం, ఆగస్టు 30 ప్రభాతవార్త:

పిటిఎం మండలానికిచెందిన సీనియర్ జర్నలిస్టు శివప్రసాద్(57) మంగళ వారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు. ఈయన 1972నుంచి వివిధ దినపత్రికల్లో జర్నలిస్టుగా పనిచేశారు. శివప్రసాద్ జర్నలిస్టు, సామాజిక సేవ, ఉపాధ్యాయునిగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు. ఈయన చేసిన సేవలను గుర్తించి ఏపి ఎస్‌సిఏ సొసైటి స్టేట్ బెస్ట్ సిటిజన్ అవార్డును 2016లో ప్రధానంచేశారు. ఈయన రాసిన కథనాలకు పలు ప్రముఖుల నుంచి అవార్డు లను అందుకొన్నారు. ఈయన మృతికి గ్రామస్థులు, బంధుమిత్రులు, పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేసి కుటుంసభ్యులను పరామర్శించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు కలరు.

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారాలోకేష్‌ను కలసిన బిసిసెల్ అధ్యక్షులు

కురబలకోట, ఆగస్టు 30 ప్రభాతవార్త :

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను మంగళవారం విమానా శ్రయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ కలిశారు. కుప్పంలో చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా వైకాపా నాయకులు దౌర్జన్యాల్లోగాయపడిన టిడిపి కార్యకర్తలు, అక్రమంగా అరెస్టు అయిన నాయకులను పరామర్శించేందుకు విచ్చేసిన నారా లోకేష్‌ను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అయూబ్‌బాషా, బొగ్గుభాస్కర్, ఆలం వల్లి, శంకర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

– కొండకిందపల్లిలో విషాదం

బి.కొత్తకోట, ఆగస్టు 30 ప్రభాతవార్త :

బాకరాపేట ఘాట్‌రోడ్డులో జరిగిన రోడ్డుప్రమాదంలో కొండకిందపల్లికి చెందిన నితీష్ అనే విద్యార్థి మృతి చెందడంతో బి.కొత్తకోట మండలం గుమ్మ సముద్రం గ్రామపంచాయతీ కొండకిందపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. డిప్లొమాకు సంబంధించి పరీక్ష రాసేందుకు కొండకిందపల్లికి చెందిన ఎగువకోట నాగరాజు, కళావతమ్మ దంపతులు కుమారుడు నితీష్, అతని బంధువు సందీప్‌తో కలసి తిరుపతికి పరీక్ష రాసేందుకు మంగళవారం ఉదయం కొండకిందపల్లి నుండి ద్విచక్రవాహనంలో బయలుదేరారు. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో బాకరాపేట ఘాట్‌రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో నితీష్ అక్కడికక్కడే మృతిచెందాడు. సందీప్‌కు తీవ్రగాయాలు కావడంతో వైద్య చికిత్సల నిమిత్తం తిరుపతికి తరలించారు. ఎగువకోట నాగరాజు, కళావతమ్మ దంపతులు వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు, కుమార్తెకు వివాహం కాగా కుమారుడు నితీష్ చదువుకుంటున్నాడు. అయితే రోడ్డు ప్రమాదంలో నితీష్ మృతిచెందిన విషయం తెలియడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

ఎంపి నిధులతో మంచికుంటపల్లె గ్రామానికి రోడ్డు

నిమ్మనపల్లె, ఆగస్టు 30 ప్రభాతవార్త :

మండలంలోని మంచికుంటపల్లె గత పాతికేళ్ళుగా రోడ్డు సౌకర్యం లేదు. పట్టా భూముల గుండా ఈ గ్రామానికి వెళ్ళాల్సి ఉంది. ఆర్‌బికేఛైర్మెన్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, అగ్రహారం సర్పంచ్ ఉషారాణి, ఎంపిటిసి కుసుమ, వైఎస్ఆర్ నాయకులు దయాకర్‌రెడ్డి పలుమార్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా దృష్టికి సమస్యను తీసుకుపోగా ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించి ఎంపి మిథున్‌రెడ్డితో చర్చించి సమస్యలను తెలపగా అప్పటికప్పుడు తమ సొంతనిధులను రూ.1.50లక్షలు ఎమ్మెల్యేకు అందజేసి సమస్యలనుపరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే ఈ నిధులను ఆర్‌బికె ఛైర్మెన్, సర్పంచ్‌లకు అందజేసి ఈ మార్గంలో నష్టం జరుగుతున్న పంటభూమి యజమానుదారులకు నగదు అందజేసి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామస్థులు పలువురు, ఎంపి, ఎమ్మెల్యేలను అభినందించారు.

సామాజిక తనిఖీలో రూ.30వేలు రికవరీ

ద్వామా పీడి ఎంసి మద్దిలేటి

పెద్దమండ్యం ఆగస్టు 30 ప్రభాతవార్త

మండలంలోని 17పంచాయితీలలో 2019-2022 వరకూ జరిగిన ఉపాధి హామీ పథకంలో మూడుసంవత్సరాలకు ఉపాధి, హౌసింగ్, పంచాయితీరాజ్ పనులకు 32కోట్లు ఖర్చు పెట్టారు. ఆపనులకు నెలరోజులక్రితం సామాజిక తనఖీ ఎస్ఆర్పీ కాంతయ్యబృందం తనిఖీనిర్వహించింది. ఈనిర్వహణలో మంగళవారం బహిరంగ సమావేశం నిర్వహించి ద్వామాపీడి మద్దిలేటి విచారణ చేట్టారు. అవెన్యూప్లాంట్ వర్షాలకు చెక్‌డ్యాంలు. ఫారంపాండ్‌పనులు, మస్టర్‌లో పేర్లు నమోదు కాకుండా పేమెంట్ తదితర తప్పులు మినహా అవినీతి జరగలేదని అన్నారు. కేవం30వేలు రికవరీకి ఆదేశించినట్లు తెలిపారు. పనులు సక్రమంగా నిర్వహించి కూలీలకు పనులు కల్పించిన టిఎ,ఎఫ్ఎలకు, టిలీడర్ అయిన ఎపివోమురళీని అభినందించారు. ఇలాగే కూలీల శాతంపెంచి పనులు సక్రమంగా చేపట్టి పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిడి నందకుమార్, సోషియల్ ఆడిట్ ఎగ్జికుటివ్ నాగేశ్వర్‌రావ్ ఎస్ఆర్‌పి కాంతయ్య, ఎంపిడివో శ్రీధర్, ఎంపిపి పూర్ణచంద్రికా రమేష్, జడ్పిటీసి పీరమ్మ, వైస్ఎంపిపి చంద్రాండ్డి, సర్పంచ్‌లు బాషా, కంటివిశ్వనాథ, చంద్రా, కోఆప్షన్ ఖాదర్‌వల్లి, కేశవ, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కుల పరిరక్షణకు కృషి చేద్దాం

బి.కొత్తకోట, ఆగస్టు 30 ప్రభాతవార్త

పౌరరక్షణ పరిరక్షణకు అందరం కృషి చేద్దామని తహసీల్దార్ ధనంజయులు పిలుపునిచ్చారు. మంగళవారం బి.కొత్త కోట మండలం తుమ్మనంగుట్ట గ్రామ పంచాయతీ సుబ్బిరెడ్డిగారిపల్లిలో సివిల్ రైట్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలణ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు తదితర అంశాల గురించి వివరించారు. ఈ సమావేశంలో ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, ఆర్ఐ బాలాజీ, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

త్వరలో జగనన్న సంక్షేమ యాత్ర

నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మెన్

మదనపల్లె, ఆగస్టు 30 ప్రభాతవార్త :

రాష్ట్రంలో త్వరలో జగనన్న సంక్షేమ యాత్ర నిర్వహించనున్నట్లు నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ సిద్దవటం యానాదయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిధిభవనంలో నియోజక వర్గ నాయిబ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పంనుంచి ఇచ్చాపురం వరకు జగనన్న సంక్షేమయాత్ర చేయనున్నట్లు తెలిపారు. ఈ యాత్రకు సంబంధించి నియోజకవర్గంలోని అందరి అభిప్రాయాలు సేకరిస్తున్నామన్నారు. అర్హత కలిగిన నాయిబ్రాహ్మణులకు ఏడాదికి రూ.10వేలు, షాపుకు 150యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, కులంపేరుతో దూషిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకుప్రభుత్వం జీఓ జారీ చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కులవృత్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుబ్రమణ్యం, నాయకులు యుగేంద్ర, సురేంద్ర, గురుగుల సుబ్రమణ్యం, ఆవుల విశ్వనాథ్, రెడ్డిశంకర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి పండగకు సర్వంసిద్ధం

కొనుగోలు దారులతో కిటకిటలాడిన పట్టణం

మదనపల్లె, ఆగస్టు 30 ప్రభాతవార్త:

వినాయకచవితి పండగ సందడి మంగళవారం మదనపల్లె పట్టణంలోని ప్రముఖ ప్రాంతాల్లో కనిపించింది. చిత్తూరు బస్టాండు, నెహ్రూబజార్, ఆర్ఆర్ వీధి, బెంగుళూరు బస్టాండు, ఎన్‌టిఆర్ సర్కిల్, నీరుగట్టువారిపల్లె, టౌన్‌బ్యాంకు సర్కిల్, ఆర్టీసి బస్టాండు సర్కిల్, గొళ్ళపల్లె క్రాస్, నిమ్మనపల్లె క్రాస్, ఈశ్వరమ్మ కాలనీ, నక్కలదిన్నె ప్రాంతాల్లో పండగకు అవసరమైన పండ్లు, అరటిఆకులు, మామిడి ఆకులు, వినాయక విగ్రహాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేయడంలో నిమగ్నమయ్యారు. కొనుగోలుదారులు, వాహనదారులతో ప్రముఖ ప్రాంతాల్లో ట్రాఫిక్ నెలకొంది. బుధవారం జరుపుకునే వినాయక చవితి పండగకు మదనపల్లెలో ఎక్కడ చూసినా రద్దీరద్దీగా ఉండడంతో పోలీసులకు సైతం అదుపు చేసేందుకు కష్టమైంది.

ఊరూరా కొలువుదీరిన బొజ్జగణపయ్యలు

కురబలకోట, ఆగస్టు 30 ప్రభాతవార్త :

వినాయక చవితిని పురస్కరించుకొని మండలంలోని ప్రతి పల్లెలోనూ బొజ్జగణ పయ్య విగ్రహాలను ఏర్పాటు చేశారు. తొలిపూజకు వినాయక విగ్రహాలు సిద్ధ మవుతున్నాయి. ముఖ్యంగా చవితికి ప్రతి పల్లెలోనూ యువత చందాలను పోగు చేసి మండపాలు ఏర్పాటు చేసుకొని విగ్రహాలను ఏర్పాటు చేయడం ఆనవాయితి. బుధవారం వినాయక పండగకు మండలపాలు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం 3, 5, 9రోజులకు నిలిపి తరువాత ఊరేగింపుగా తీసుకెళ్ళి నిమజ్జనం గావిస్తారు. గ్రామాల్లో చవితి సందడి నెలకొంది.

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం : ఒకరు అరెస్ట్

ములకల చెరువు, ఆగస్టు 30, ప్రభాతవార్త

ములకల చెరువు కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ మూడు రోడ్లు కూడలిలో పోకనాటివారిపల్లికి చెందిన వై.గురువారెడ్డి గుట్కా ప్యాకెట్లు తరలిస్తుండగా ఎస్సై డి.వై.స్వామి మరియు హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, సిబ్బంది మహేంద్రకుమార్, మహేష్ దాడి చేసి గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వాహనాల వేలంలో రెండులక్షలు ఆదాయం

మదనపల్లెఫైర్, ఆగస్టు 30 ప్రభాతవార్త :

మదనపల్లె ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం వాహనాల వేలంపాటలు నిర్వహించారు. వివిధ కేసుల్లో 23వాహనాలు పట్టుబడ్డాయి. వాటిని వేలం వేయగా రూ.2లక్షలు ఆదాయంవచ్చినట్లు సిఐ మురళికిషోర్ పేర్కొన్నారు. ఈ వేలంపాటల్లో 30మంది పాల్గొన్నారు.

ఆప్కోస్ ఉద్యోగులకు పీఆర్‌సీ అరియర్స్ ఇవ్వాలి : సీఐటీయూ

కడప వైద్య విభాగం, ఆగస్టు 30, ప్రభాతవార్త

వైవీయూలో ఆప్కోస్ ఉద్యోగులకు పీఆర్‌సీ అరియర్స్ ఇవ్వాలని మంగళవారం కడపలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులురెడ్డి అన్నాఉ. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వైవీయూలో టైం స్కేల్ ఉద్యోగులకు చెల్లించిన విధంగానే తమకు పీఆర్‌సీ అరియర్స్ చెల్లించాలని వైవీయూ ఆప్కోస్ ఉద్యోగులు కోరారు. ఆప్కోస్ ఉద్యోగులు కూడా టైం స్కేల్ ఉద్యోగులకు ఏ ఉత్తర్వులు ప్రకారం బకాయిలు చెల్లించారో తమకు అదే ఉత్తర్వుల మేరకు బకాయిలు చెల్లించాలని కోరారు. రిజిస్ట్రార్ ఉత్తర్వులు లేవని సమాధానమిచ్చారు. దీనికి ఆప్కోస్ ఉద్యోగులు మాట్లాడుతూ టైం స్కేల్ ఉద్యోగులకు ఇవ్వాలని ఉన్న ఉత్తర్వులు చూపించాలని పట్టు పట్టారు. కానీ యూనివర్శిటీ అధికారుల దగ్గర కూడా సమాచారం లేదు. ఆప్కోస్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏపీ అమలు కావడం లేదు. మాకు ఉద్యోగం రెగ్యులర్ చేయండి ఆ తరువాత మకు ప్రభుత్వ పథకాలు రాకున్నా పర్వాలేదదన్నారు. జిల్లాకు వచ్చిన సీఎం యూనివర్శిటీపైన, అభివృద్ధి, అక్రమ నియామకంపైన పరిశీలించాల్సిందిగా మనవి చేశారు. ఈ కార్యక్రమంలో సీజీ అనిల్‌కుమార్‌రెడ్డి, పీవీ రాధాకృష్ణ, పీబీవీ రామాంజిరెడ్డి, వీరశివారెడ్డి, నవీన్‌కుమార్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చవితి పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి: సిఐ సురేష్

కలికిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త:

పంచాయితీలలో వినాయకచవితిపండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వాల్మీకిపురం సిఐ బిఎన్.సురేష్ వినాయక చవితి పండగ నిర్వాహకులకు సూచించారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో విగ్రహ ఏర్పాట్ల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటుతో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యుత్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సిఐ సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ మధుసూదనచారి, హెడ్‌కాని స్టేబుల్ రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

దువ్వూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త

మండల కేంద్రమైన దువ్వూరులో మంగళవారం రసాయనిక ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సీఐ దస్తగిరి బాబు మాట్లాడుతూ ఏఎస్పీ ఉమామహేశ్వర్ రావు ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించామని, ఈ దాడుల్లో దువ్వూరుకు చెందిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర దుకాణంలో అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్నారని తెలియడంతో దాడులు నిర్వహించామన్నారు. దీంతో రూ.266.50 యూరియా బస్తా అమ్మాల్సి ఉండగా రూ.300 విక్రయించడంతో 6ఎ కేసు నమోదు చేశామన్నారు. ఎరువుల దుకాణంలో రూ.1.56లక్షలు విలువ చేసే 425 బస్తాల యూరియాను సీజ్ చేసినట్లు తెలిపారు. దుకాణదారులు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే వాటి సమాచారాన్ని తమకు తెలిపితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేర్న కుమార్ బాధ్యతలు స్వీకరణ

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 30, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా మంగళవారం ప్రేర్నకుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రొద్దుటూరులో శాంతి భద్రతలకు తమ వంతు కృషి చేస్తానన్నారు. అధికారులు, నాయకులు, ప్రజలు సహకరించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. పట్టణంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గుండెపోటుతో టీడీపీ సీనియర్ నాయకుడు మృతి

– సోంపల్లిలో తెదేపాకు తీరని లోటు

ములకల చెరువు, ఆగస్టు 30, ప్రభాతవార్త



ములకల చెరువు మండలం సోంపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు సురేంద్రబాబు అలియాస్ బాబు(50) మంగళవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. మంగళవారం ఉదయం బాబుకు ఒక్క సారిగా ఛాతిలో నొప్పి వస్తోందని కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు హుటాహుటిన ములకల చెరువులోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడని ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారని తెలిపారు. బాబు మృతితో సోంపల్లి గ్రామంలో తెదేపాకు తీరని లోటు ఏర్పడింది. పార్టీ ఆవిర్భావం నుంచి బాబు కుటుంబం తెదేపాలోనే కొనసాగుతోంది. మృతుడు బాబు సోదరి గతంలో తెదేపా తరుపున సోంపల్లి సర్పంచిగా గెలుపొందారు. బాబు మృతి చెందడం పట్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ, మాజీ జడ్పీటీసీ కువైట్ శంకర్, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి త్యాగరాజు, పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్, టీడీపీ మండల అధ్యక్షులు పాలగిరి సిద్ధ, నాయకులు సిద్దయ్య, రమణారెడ్డి, చెన్నకృష్ణ, కేశవ తదితరులు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నియోజక వర్గంలో 284 వినాయక విగ్రహాలకు అనుమతి

ములకల చెరువు, ఆగస్టు 30, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించి మండలాల వారీగా వినాయక విగ్రహాలకు అనుమతి ఇవ్వడం జరిగింది. ములకల చెరువు 96, పెద్దతిప్పసముద్రం 72, బి.కొత్తకోట 50, ముదివేడు 22, తంబళ్లపల్లె 20, పెద్దమండ్యం 25 విగ్రహాలకు అనుమతి ఇచ్చినట్లు ఎస్సైలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహాలకు అనుమతి తీసుకున్న వారు మూడు రోజుల్లో నిమజ్జనం చేయాలన్నారు. విగ్రహాలు నడివీదుల్లో ఉంచకకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, విగ్రహాల ముందు అశ్లీల నృత్యాలు చేయకుండా, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. వాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులకు ఎస్సైలు డివై.స్వామి, మధురామచంద్రుడు, రామ్మోహన్, సుకుమార్, శోభారాణి, వెంకటేష్ తెలిపారు.

వన్యప్రాణికి ప్రాణరక్షణ

– వెల్లటూరు బీట్ ఆఫీసర్ భార్గవి చొరవ

పెండ్లిమర్రి, ఆగస్టు 30, ప్రభాతవార్త:

మండలంలోని చెన్నంరాజుపల్లె సమీపంలో ఒక చిన్న జింక పిల్ల రెండు రోజుల క్రితం బావిలో పడి ఆర్తనాదాలు చేస్తోంది. గమనించిన రైతు శివారెడ్డి వెల్లటూరు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ భార్గవికి మంగళవారం సమాచారం అందించారు. వెంటనే స్పందించిన బీట్ ఆఫీసర్ ఘటనా స్థలానికి చేరుకొని బావిలో ఉన్న జింక పిల్లను రైతు సహాయంలో ఎట్టకేలకు బయటకు తాసి ప్రాణాలు కాపాడారు. జింక పిల్లను కాపాడి అడవిలో వదలడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రకృతిహిత వినాయకుని పూజిద్దాం..

పర్యావరణాన్ని కాపాడుదాం..

కడప లీగల్, ఆగస్టు 30, ప్రభాతవార్త

ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, సాక్షి వారి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా న్యాయ శాఖాధికారి ఎస్.కవిత విచ్చే శారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ ప్రకీతి హిత వినాయకుని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం, గణేష్ నిమజ్జనానికి ముందు ప్లాస్టిక్ మరియు కరగని ఆభరణాలను తొలగించండి, వినాయక విగ్రహాల అంకరణలో సహజమైన రంగులనే వాడండి, ఆయిల్ పెయింట్, రసాయనిక రంగులు వాడవద్దు, జలాశయాల్లో మట్టి విగ్రహాలకు మాత్రమే స్థానం కల

ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలలో ఘన విజయం

బద్వేలు అర్బన్, ఆగష్టు 30 ప్రభాతవార్త :

పట్టణ పరిధిలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలలో అన్ని గ్రూపులలో ఉత్తమ ఫలితాలు సాధించారు. సిఈసి గ్రూప్ నందు సురేంద్రారెడ్డి 481/500 మార్కులతో స్టేట్ టాప్‌గా నిలవగా, 463 మార్కులతో ఓబులయ్య, 458 మార్కులతో ఖాజా నాయబ్ రసూల్, 456 మార్కులతో నాయబ్ రసూల్, 442 మార్కులతో నరేష్, 441 మార్కులతో కృష్ణ వర్ధన్, బైపీసీ గ్రూప్ నందు 432/440 మార్కులతో శైలజా కళాశాల టాపర్‌గా, 431 మార్కులతో సబియా సుల్తాన్, 430 మార్కులతో భార్గవి, 426 మార్కులతో ఫాతిమా కౌసర్, 422 మార్కులతో మాబుచాన్, ఎంపీసీ గ్రూప్ నందు 470 కి గాను 461 మార్కులు కౌసిక్ టాపర్‌గా నిలవగా 455 మార్కులతో జి.యశశ్రీ, 453 మార్కులతో బి.టి.యశశ్రీ, 448 మార్కులతో కీర్తి, 446 మార్కులతో శివస్ఫూర్తిశ్రీ, 444 మార్కులతో లక్ష్మీరెడ్డి, 441 మార్కులతో శివ గణేష్, 439 మార్కులతో రోషిణి, 436 మార్కులతో మనోజ్ కుమార్, 431 మార్కులతో లిఖిత ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ మల్లెముల లక్ష్మీ నారాయణ, డైరెక్టర్లు గంగిరెడ్డి, కళాశాల అధ్యాపక బృంధం పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం : డీఎస్పీ

పులివెందుల, ఆగస్టు 30, ప్రభాతవార్త :

పులివెందుల సబ్‌డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. పులివెందుల సబ్‌డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సబ్‌డివిజన్ పరిధిలోని పలు పోలీసుస్టేషన్లలో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 7కేసులు నమోదు చేయడంతో పాటు 36మందిని అదుపులోకి తీసుకుని రూ.1.11లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ప్రాంతాలపై దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 94 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గుట్కా విక్రయ స్థావరాలపై దాడులు చేసి 8కేసులలో 14మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న రూ.3.02లక్షల విలువైన 303 ప్యాకెట్లు ఉన్న 24సంచులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. బహిరంగప్రదేశాలలో మద్యం విక్రయిస్తున్న 23మందిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశామన్నారు. వేంపల్లె పోలీసుస్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ ఉన్న 980కేజీల చౌకబియ్యాన్ని నిల్వ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి ఐషర్ వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించండి

పులివెందుల, ఆగస్టు 30, ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతాఓటు తనకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రుల వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి కోరారు. మంగళవారం పులివెందుల మున్సిపల్ కార్యాలయం, సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలను ఆయన సందర్శించారు. డిగ్రీ పూర్తిచేసిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అనంతరం జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థిగా నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇన్‌ఛార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డిలను ఆయన కలిశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినయాకుడే ముద్దు - రసాయనిక బొమ్మలు వద్దు

పుల్లంపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త

మట్టి వినాయకుడు ముద్దు... రసాయనిక వినాయక బొమ్మలు వద్దు అంటూ పుల్లంపేట మండల కేంద్రంలోని ప్రత్యూష పాఠశాల విద్యార్థినులు మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థిని విద్యార్థులతో గ్రామాల్లో మట్టి వినాయకుడు ముద్దు అని తెలియజెప్పాలని ఈ సందర్భంగా వారు కోరారు. స్వయంగా మట్టి తెచ్చుకొని చిన్నారులు వినాయకుని విగ్రహాలను తయారు చేయడంలో వారి ప్రతిభను కనబరచడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహులు వారిని కొనియాడారు. ఈ విగ్రహాలను పాఠశాల ఆవరణంలో ప్రదర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలు తయారు చేసిన మట్టి వినాయకుని విగ్రహాలను వీక్షించి పిల్లలను అభినందించినట్లు పేర్కొన్నారు. మట్టి విగ్రహాలతో వాతావరణానికి హాని కలదని ఈ సందర్భంగా విద్యార్థినులతో వారు సూచించారు.

మానవత సేవా సంస్థ తీరు అభినందనీయం

వేంపల్లె, ఆగస్టు 30, ప్రభాతవార్త :

మానవత సేవా సంస్థ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తీరు అభినందనీయమని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లె శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రమాదాల్లో గాయపడిన వారికి సాయం అందించడం, మరణించిన వారి అంతిమ యాత్రల కోసం శాంతిరథాలు, ఫ్రిజ్‌లు, బాక్సులు సమకూర్చడం, రక్తదానం, వస్త్రదానం, విద్యాదానం, తదితర సేవా కార్యక్రమాలు మానవత సంస్థ నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మానవత సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 108మందితో ప్రారంభమై నేడు రాష్ట్ర వ్యాప్తంగా 0ఉమ్మడి జిల్లాల్లో మానవ సేవా సంస్థలు సేవలు విస్తరించిందన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడి ఆపన్నహస్తం అందించడమే తమ సంస్థ లక్ష్యమని ఆయన అన్నారు. వేంపల్లె మండల శాఖ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, సహాయ ఛైర్మన్ రవిశంకర్‌గౌడ్‌లు సంస్థ అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి ప్రసంగించారు. అంతకుముందు వేంపల్లె మండలశాఖ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, సహాయ ఛైర్మన్ రవిశంకర్‌గౌడ్‌ల అధ్యక్షతన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షుడు ఓబుళరెడ్డి, కార్యదర్శి బాలాజి, కోశాధికారి రామమనోహర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, ఈసీ మెంబర్స్ తిరుమలశెట్టి శ్రీకళ, తేజేంద్ర, మదార్‌షావలి, శివకుమార్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.

వినాయక మండపాలు ఏర్పాటు

పుల్లంపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలో వినాయక మండపాలను పలు గ్రామాల్లో భక్తులు ఏర్పాటు చేసుకొన్నారు. కరోనా వల్ల 2 సంవత్సరాలుగా వినాయకచవితి పండుగ చేసుకోవడానికి ప్రజలు దూరంగా ఉండడంతో ఈసారి ఎంతో మక్కువతో మండపాలను ఏర్పాటు చేసి వినాయకుని ప్రతిష్ఠించి పూజలను చేయడానికి సంసిద్ధులవుతున్నారు. ఎక్కడ చూసినా విగ్రహాలను తీసుకురావడంతో యువత కేరింతలు కొడుతూ గ్రామాల్లోని చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు వినాయకుడి మండపాల్లో పనులను కొనసాగిస్తున్నారు. నేటి ఉదయం నుంచి వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలను ప్రారంభించనున్నారు.

బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విగ్రహాలు పంపిణీ

సీఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మట్టి విగ్రహాలు పంపిణీ

బద్వేలు, ఆగష్టు 30 ప్రభాతవార్త :

ప్రతి యేటా వినాయక చవితిని పురస్కరించుకొని బొమ్మన ఫౌండేషన్ సహకారంతో జిల్లా స్థాయిలో అనేక ప్రాంతాల్లో మట్టితో తయారుచేసిన వినాయక స్వామి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా అందించడం చాలా సంతోషకరం అని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం బొమ్మన ఫౌండేషన్ నిర్వాహకులు బొమ్మన సుబ్బరాయుడు, డైరెక్టర్ బొమ్మన విజయ్ సహకారంతో మైదుకూరు రోడ్‌లోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సీఐ చేతుల మీదుగా ప్రజలకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు స్వస్తి పలికి మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను ప్రజలకు బొమ్మన ఫౌండేషన్ వారు ఉచితంగా అందించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. బొమ్మన ఫౌండేషన్ డైరెక్టర్ బొమ్మన విజయ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి నిరంతరాయంగా పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆవులేటి శేఖర్ రాయల్, బొమ్మన రాము, రవి, నాగేంద్ర, సుబ్బరాయుడు, బాల, సురేంద్ర, ఓబుల్ రెడ్డి, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు నూతన మార్కెట్ గణనాథుని పండగ సందడి

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని నూతన మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. చవితి పండగ వేడుగ సందర్భంగా నూతన మార్కెట్ మంగళవారం సాయంత్రం పెద్ద సంఖ్యలో జనం తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది. పట్టణంలోని నూతన మార్కెట్‌తో పాటు తొలగించిన మార్కెట్ ఏరియా, విజయ్ కుమార్ సర్కిల్, రామేశ్వరం, ఆనా బంక్ సర్కిల్, సుధా థియేటర్ ప్రాంగణం, అంబేద్కర్ సర్కిల్ తదితర ప్రాంతాల్లో పూజా సామగ్రి దుకాణాలు కొనుగోలుదారులతో కళకళలాడాయి. గతంతో పోలిస్తే పూజా సామగ్రి ధరలు మరింత పెరిగాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. పత్రి రూ.20, మామిడి ఆకులు రూ.20, కొమ్మరికాయ సైజును బట్టి రూ.20 నుంచి రూ.40, అరటిపండ్లు డజను రూ.40, రూ.60, వెలక్కాయ, సీతాఫలం తదితరమైనవి ఒక్కోటి రూ.10 నుంచి రూ.20 తో విక్రయిస్తున్నారన్నారు. అలాగే గణేశుని మట్టి బొమ్మలు సైజును బట్టి రూ.100 నుంచి రూ.400 మధ్య ధరల్లో అమ్ముతున్నారని కొనుగోలుదారులు వాపోతున్నారు. ఏది ఏమైనా గత రెండు సంవత్సరాల పాటు కరోనాతో వినాయక చవితికి దూరంగా ఉన్న ప్రజలు ఈ ఏడాది పండగను ఘనంగా జరుపుకోనున్నారు.

దోమకాటుకు గురికాకుండా జాగ్రత్త వహించాలి

వేంపల్లె, ఆగస్టు 30, ప్రభాతవార్త :

ప్రజలు దోమకాటుకు గురికాకుండా జాగ్రత్త వహించాలని జిల్లా మలేరియా అధికారి మనోరమ సూచించారు. మంగళవారం వేంపల్లె, చక్రాయపేట పీహెచ్‌సీల పరిధుల్లోనే చిలేకాంపల్లెలో దోమల నివారణ కోసం జరుగుతున్న పైరత్రం పిచికాఇని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మొదలయ్యాయి కాబట్టి దోమకాటుకు గురికాకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలనితెలిపారు. డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లైతే రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి, సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్యకార్యకర్తలు భాస్కర్, గంగాదేవి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సివిల్ రైడ్స్‌డే

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త

రైల్వేకోడూరు సచివాలయం-4 వేంకటేశ్వర కాలని నందు సివిల్ రైడ్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, డిటి అమరేశ్వరి, ఎంపిడిఒ సిహెచ్ నాగార్జునలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలోని పౌరులు అందరూ సివిల్స్‌డే పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రతి మనిషి సమాజంలోని గురుతర బాధ్యతలను గుర్తించి మానవహక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఒ రామకృష్ణారెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్ నౌషద్, వెంకటేశ్వరాపురం కాలని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి పండుగ

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 30ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలంలో గ్రామాల్లో సైతం వినాయక పండుగ సందర్భంగా గణపతి విగ్రహాలను ట్రాక్టర్లతో సంబరాలతో ఊరేగింపు చేసుకుంటూ తీసుకువెళ్తున్నారు. పోరుమామిళ్ళ పట్టణం, రంగ సముద్రం, కృష్ణంపల్లె, చిన్నయపల్లె, గొళ్లపల్లె, రాజా సాహెబ్ పేట, చింతలపల్లె తదితర గ్రామాలకు గణపతి విగ్రహాలు భారీగా తరలివెళ్లాయి. ప్రతి గ్రామాల్లోని ప్రజలు ఈ వినాయక పండుగను ఉత్సాహంగా చేస్తున్నారు. గత రెండు సంవత్సరాల నుండి వినాయక చవితి పండుగ జరగకపోవడం వల్ల ఈ సంవత్సరం అత్యంత వైభవంగా ప్రతి గ్రామీణ ప్రాంతాల్లో భారీఎత్తున వినాయక విగ్రహాలను కొనుగోలు చేసి పండుగలు చేసుకుంటున్నారు. విగ్రహాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా ముందస్తు జాగ్రత్తలు పోలీసులు, గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది.

వ్యాక్సిన్లు వేసి మూగ జీవిలాలను కాపాడండి

- జిల్లా వ్యవసాయ శాఖ సలహా సభ్యులు దిన్నెపాడు రాజు

రామాపురం, ఆగస్టు 30ప్రభాతవార్త:

ప్రభుత్వం అందిస్తున్న వ్యాక్సిన్లు వేసి మూగజీవాలను కాపాడాలని జిల్లా వ్యవసాయ శాఖ సలహా సభ్యులు దిన్నెపాడు రవిరాజు పేర్కొన్నారు. మంగళవారం రామాపురం మండలం పొత్తుకూరు పల్లెలో గొర్రెలలో నట్టల నివారణ కోసం అంతర పరాన్న జీవుల నిర్మూలన కోసం పదకొండు వందల జీవాలకు నట్టల నివారణ ముందును వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో కూడా గొర్రెలకు నట్టల నివారణ మందుతో పాటు టీకాలు కూడా వేసి జబ్బులు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ఏడిఏహెచ్ డాక్టర్ ముత్తయ్య మాట్లాడుతూ ఈ సీజన్‌లో చిటుక వ్యాధి, గొంతు వ్యాపు వ్యాధి, మాచూసి వంటి రోగాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ముందు జాగ్రత్తగా టీకాలు వేసుకోవాలని రైతులను కోరారు. కార్యక్రమంలో రామాపురం పశు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, రైతులు కృష్ణారెడ్డి, రమణయ్య, వీరయ్య, రమేష్, గురవయ్య, పాలకొండయ్య, వెంకటరామ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జనరంజక పాలన

పులివెందుల, ఆగస్టు 30, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో జనరంజక పాలన సాగుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం వేముల మండలంలోని చాగలేరు ఎస్సీ కాలనీ, గుండ్లపల్లె గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తూ సీఎం జగనన్న దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమని ఆయన చెప్పారు. గుండ్లపల్లెలో పాడా నిధులతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంటును ఎంపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, వేముల జడ్పీటీసీ బయపురెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకుడు వెంకట నారాయణ, యువనాయకులు హర్షవర్ధన్‌రెడ్డి మహేశ్వర్‌రెడ్డి, సర్పంచి అర్జున, చెన్నారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మిదేవి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, మల్‌రెడ్డి, ఎంపీడీవో వియరాఘవరెడ్డి, గుండ్లపల్లె సాంబుడు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్టీ కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

- తహశీల్దార్ సత్యానందం

రామాపురం, ఆగస్టు 30ప్రభాతవార్త:

గువ్వల చెరువు ఎస్టీ కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తహశీల్దార్ సత్యానందం తెలిపారు. మండలంలోని గువ్వల చెరువు పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సమావేశం స్థానిక సర్పంచ్ ఎం. రత్నమ్మ ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధికారులు కాలనీ వాసులతో సమావేశం నిర్వహించారు. కాలనీకి అవసరమైన సదుపాయాలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని రెడ్డి వారిపల్లి వెనుకవైపున ఉన్న సర్వే నెంబర్ 1 నందు 5 ఎకరంలో ప్రభుత్వ భూమి ఉందని, ఆ భూమిలో అవసరమైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకుంటే అక్కడే మీకు అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. కొంత మంది ఇక్కడే ఉంటాము మాకు ఇంటి స్థలాలు ఇప్పించాలని వారు తహశీల్దార్‌ను కోరారు. ఈ విషయంపై తహశీల్దార్ మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈవో రామకృష్ణుడు, ఆర్ఐ రెడ్డిబాబు, సర్పంచ్ రత్నమ్మ, ఎంపిటిసి మౌలానా, నీలకంఠరావుపేట హాస్టల్ వార్డెన్ అనుపమ వైస్సార్ సిపినాయకులు ఎం. శివయ్య, సెక్రటరీ, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వినాయకచవితికి ఆకాశాన్నంటిన వస్తువుల ధరలు

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలో వినాయకచవితి పండుగను పురస్కరించుకొని వ్యాపారులు ధరలను ఆకాశానికి అందేవిధంగా వ్యాపారాలు నిర్వహించినట్లు మండలంలో భారీగా ఆరోపణలు ఉన్నాయి. గత 3 సంవత్సరాలుగా కరోనా ఉన్న నేపథ్యంలో ప్రజలు గుట్టుచప్పుడుగా పండుగలను నిర్వహించేవారని ఈ దఫా భారీఎత్తున వినాయకచవితిని జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో కనపడిన వస్తువులను ప్రజలు కొనుక్కొనేందుకు వెనకడుగు వేయలేదు. ఇదేకోవలో వ్యాపారులు పూర్తిస్థాయిలో ప్రభుత్వ నియమ నిబంధనలు పక్కనబెట్టి ధరలను మూడింతలు అధనంగా అమ్ముడం ప్రారంభించారని కొనుగోలుదారులు బోరున విలపించారు. ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణంలోని టోల్‌గేటు నుండి బస్టాండు కూడలి వరకు ఉన్న పూల వ్యాపారులు డబల్ రేట్లతో విక్రయించి అధికంగా సొమ్ము చేసుకొంటున్నారని ఆరోపించారు. అయితే ఇదేకోవలో నియంత్రణ అధికారులు కనుమరుగు కావడంతో విచ్చలవిడిగా వ్యాపారులు విక్రయించి భారీఎత్తున సొమ్ము చేసుకొన్నారు. ధరల నియంత్రణలో అధికారులు ప్రత్యేక చొరవ చూపితే పూర్తిస్థాయిలో కొన్ని షాపులను సీజ్ చేసే పరిస్థితులు మెండుగా ఉన్నాయి. కనీసం మట్టితో చేసిన వినాయకుని ప్రతిమలను కూడ అత్యధిక రేట్లకు అమ్ముడం ఏమిటని కొనుగోలుదారులు ముక్కున వేలేసుకొన్నారు.

లోకేష్‌ను సన్మానించిన మండిపల్లి

రాయచోటి, ఆగస్టు 30ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబును మంగళవారం తిరుపతి విమానాశ్రమంలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రమంలో దిగిన నారా లోకేష్ బాబును రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి రాయచోటి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. రాయచోటి నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మెజార్టీ విజయం సాధించాలని నారా లోకేష్‌బాబు అన్నట్లు తెలిసింది. అనునిత్యం నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన తెలియజేసినట్లు రాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయచోటి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముందస్తు వినాయక చవితి ఉత్సవాలు

వేంపల్లె, ఆగస్టు 30, ప్రభాతవార్త :

వేంపల్లెలోని శ్రీచైతన్య హైస్కూల్‌లో మంగళవారం ముందస్తు వినాయక విత్తి ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు వారి నైపుణ్యాన్ని బట్టి మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించారు. వాటిని కరస్పాండెంట్ చూసి బహుమతులు అందించారు. అనంతరం నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి సన్నిధిలో ఆర్ఎస్ఎస్ సహకార్యకారిణి బాగయ

బ్రహ్మంగారి మఠం, ఆగష్టు 30 ప్రభాతవార్త :

జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ అఖిల భారత సహకార్యకారిణి బాగయ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వీరికి మఠం యాజమాన్యం సాదరంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలతో పాటు, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం బ్రహ్మంగారి నివాసం, పోలేరమ్మ గుడి, కక్కయ్య సమాధి, బ్రహ్మంసాగర్ ప్రాజెక్టును సందర్శించి వెళ్ళారు. వీరి వెంట ఆర్ఎస్ఎస్ క్షేత్ర ప్రచారక్ భారత్ ప్రాంత సహకారిని యు గంధర్, జిల్లా ప్రచారక్ సేతు, విభాగ ప్రచారక్ లక్ష్మణ్, విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు నాగార్జున, శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విరజానంద స్వామి, బిజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుబ్బరాయుడు, బిజేపి మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డితో పలువురు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

చిన్నమండెం, ఆగస్టు 30ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వైఎస్సార్ జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీ ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ పురుషోత్తంరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎజి శ్రీనివాసులు, స్థానిక ఏవో గీతలతో కలిసి రెడ్డెయ్యశెట్టి, వరసిద్ధి వినాయక ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఆ దుకాణాలలో స్టాక్ బుక్‌కు, ఎరువులకు వ్యత్యాసం ఉన్నందున రెండు దుకాణాలను స్టాప్‌సేల్స్ ఇచ్చి రిజిస్ట్రర్లు సక్రమంగా నిర్వహించాలని హెచ్చరించారు. అలాగే అధిక ధరలకు విక్రయాలు జరిపితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామరాజు, పోలీసు రాజారెడ్డి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఘన నాథుని ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- డిఎస్పీ శ్రీధర్

రాయచోటి, ఆగస్టు 30ప్రభాతవార్త:

ఘన నాథుని ఉత్సవాలను శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవలసి డిఎస్పీ శ్రీధర్ పేర్కొన్నారు. రాయచోటి పట్టణ పోలీసు కార్యాలయం నందు, మండపాల నందు ఏర్పాటు విగ్రహాలను ఏర్పాటు చేసిన తర్వాత నిమజ్జనం అయ్యేంత వరకు తీ